# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

శనివారం | 8 మార్చి 2025 | 12 పేజీలు




3

## 290 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

లారీ డ్రైవర్, ఓనర్, బియ్యం సరఫరాదారులపై కేసు నమోదు



10



# వనితా వందనం..!

## అన్ని రంగాల్లో రాణిస్తున్న జిల్లా మహిళలు

- మహిళా దేవోభవ.. 'ఆమె'కు అండగా రేవంత్ సర్కారు
- సర్కారు ప్రోత్సాహంతో ఉమ్మడి ఆదిలాబాద్ దూసుకెళ్తున్న వనితలు
- నిర్ణయాత్మక శక్తిగా మహిళామణులు
- అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న అతివలు
- 'ఆమె'కు అండగా రేవంత్ సర్కారు
- ఆమె కోసం మానవీయ పథకాల అమలు
- పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం
- జాతీయ స్థాయిలో రాణిస్తున్న అడవి బిడ్డలు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఆమె.. సమాజానికి మాతృమూర్తి. పాలనలో చైతన్య దీప్తి. అన్ని రంగాల్లో నిర్ణయాత్మక శక్తి. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ ఇప్పుడు అన్నింట్లోనూ దూసుకెళ్తున్నది. పురుషాధిపత్యాన్ని సవాల్ చేస్తూ సగౌరవంగా నిలబడుతున్నది. సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నది. రేవంత్ సర్కారు చేయూతతో అతివలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారు. స్థానిక సంస్థల పీఠాలను అధిష్టించి పాలనలో తమదైన ముద్ర వేస్తున్నారు. ఉన్నత కొలువులను సాధించి నిర్ణయాత్మక శక్తిగా నిలుస్తున్నారు. విద్య, వైద్య, వ్యాపార, క్రీడా రంగాల్లో సత్తా చాటుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పలువురు జాతీయ స్థాయిలో ఆదిలాబాద్ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు రాజకీయాల్లో రాణిస్తున్నారు.



### ఆదిలాబాద్ ఎస్పీగా
## అఖిల్ మహాజన్

- కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం బదిలీ

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న గౌస్ ఆలంను కరీంనగర్ సీపీగా ప్రభుత్వం బదిలీ చేసింది. శుక్రవారం జరిగిన ఐపీఎస్ బదిలీల్లో భాగంగా సిరిసిల్ల జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న 2017 బ్యాచ్‌కు చెందిన అఖిల్ మహాజన్‌కు ఆదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



### రామగుండం సీపీగా
## అంబర్ కిషోర్ ఝా

సీఐడీ విభాగానికి ఎం.శ్రీనివాస్ బదిలీ



12

## మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- మహిళల ఆర్థిక తోడ్పాటుకు ప్రభుత్వం చేయూతనందిస్తోంది
- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో గిరిజన మిల్లెట్ బిస్కెట్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అందునాయక్ తండా ఇందిరా మహిళా సమాఖ్య కార్యాలయంలో జిల్లా  గ్రామీణభివృద్ధి సంస్థ సర్ఫ్ ఆధ్వర్యంలో గిరిజన మిల్లెట్ బిస్కెట్ యూనిట్ ను జిల్లా పాలనాధికారి రాజర్షి షా, సబ్ కలెక్టర్ యువ రాజ్ మర్మాట్‌లతో కలసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం మహిళ సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేం దుకు కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఇందిరా మహిళ శక్తి క్యాంటిన్లు నెలకొల్పి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నామన్నారు. మహిళలకు ప్రత్యేకంగా అద్దె బస్సులు నడపడానికి ఇస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

### అక్రమాలకు పాల్పడితే
## ఇక చర్యలు తప్పవు



6

- అక్రమంగా డోర్ నెంబర్‌లు ఇస్తే వేటు తప్పదు
- ఇంటి నిర్మాణ అనుమతుల్లో ఇబ్బంది పెట్టొద్దు
- వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్
- మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం



## మహిళా అభివృద్ధే సమాజ అభివృద్ధి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



# మహిళా అభివృద్ధే సమాజ అభివృద్ధి

- సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం
- బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి
- సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి
- నిర్మల్ జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, శుక్రవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని పలు పాఠశాలల విద్యార్థులచే బాలికలు, మహిళల ప్రాముఖ్యతపై ప్రదర్శింపబడ్డ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పలువురు ఎఎన్ఎం, ఆశా, తదితర మహిళలు మాట్లాడుతూ, నిత్య జీవితంలో మహిళల ప్రాముఖ్యతను



వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేటి ఆధునిక యుగంలో మహిళలు అవని నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో తమ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అందరి ఇండ్లలో చిన్నతనం నుంచే బాలురతో సమానంగా బాలికలను పెంచాలన్నారు. బాలికలకు మంచి విద్యను అందించి, వారు జీవితంలో గొప్పగా ఎదిగేలా ప్రోత్సహించాలన్నారు. నేడు ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటు వల్ల మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు మొదలుకొని, గొప్ప వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్నారని తెలిపారు. మహిళలు అంతా తమ వ్యక్తిగత ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దేశ, ప్రపంచ అభివృద్ధిలో మహిళలు నేడు కీలక పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగినులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాలో మహిళలకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్) జి. రాధిక మాట్లాడుతూ, మహిళలందరికీ మహిళల హక్కులు, చట్టాలు, రక్షణపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో వీటిపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అణగదొక్కబడిన మహిళలకు న్యాయ సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. మహిళలు పరిపూర్ణంగా తమ హక్కులను పొందినప్పుడే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలని అన్నారు. సమాజం, కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు. మహిళల హక్కులను కాపాడడం, సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని అన్నారు. ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై మహిళలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆయా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిర్వహించిన పలు పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి కలెక్టర్, అధికారులు ప్రశంసా పాత్రాలు, అందజేసి వారిని అభినందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన మహిళా ఉద్యోగులు, సిబ్బందికి కలెక్టర్ శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. మున్ముందు మరింత ఉత్సాహంతో పనిచేసి, విధి నిర్వహణలో ఉత్తమంగా నిలవాలన్నారు. అంతకు ముందు జిల్లా అధికారులు కలిసి జిల్లా కలెక్టర్‌ను సన్మానించారు. తర్వాత కలెక్టరేట్ ఆవరణలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను కలెక్టర్ పరిశీలించి, బాగా ముగ్గులు వేసిన వారికి జ్ఞాపికలను అందజేసి, అభినందించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎసిడిపిఓ నాగమణి, జిల్లా అధికారులు, ఎస్ హెచ్ జి మహిళలు, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఎఎన్ఎం, ఆశాలు, మహిళలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జనరిక్ ఔషదాలు ఆరోగ్య సంరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తాయి

- జనరిక్ మందులను సద్వినియోగం చేసుకోవాలి
- జనరిక్ మందులపై అవగాహన పెంచుతున్నాం..
- డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ హరీష్



**జన్నారం, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

జనరిక్ మందుల వినియోగంపై ప్రజలలో అవగాహన పెంచుతున్నామని జనరిక్ మందుల దుకాణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. జనరిక్ ఔషధాలు సంపూర్ణ మార్గదర్శి అనే కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం జన్నారంలో ఏర్పాటు చేసిన జన ఔషధీ దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనరిక్ మందులు మంచి నాణ్యతతో తక్కువ ధరకు లభిస్తాయని వెల్లడించారు. ప్రజలు కూడా జనరిక్ మందులను వినియోగించేలా అవగాహన పెంచుతున్నామని ఆయన వెల్లడించారు. ఈ మందుల కేంద్రాన్ని అనిల్ ఫార్మసిస్ట్ మంజూరు చేయడం జరిగిందన్నారు. మంచిర్యాల జిల్లాలో జన్నారం బెల్లంపల్లి మంచిర్యాలలో ఈ కేంద్రాలు మూడు మాత్రమే ఉన్నాయన్నారు. జనరిక్ ఔషధాలు ఆరోగ్య సంరక్షణలో దేశంలో గాని ప్రపంచంలో గాని ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. ఇవి భద్రమైన సమర్థవంతమైన తక్కువ ఖర్చుతో లభించే బ్రాండెడ్ ఔషధాల ప్రత్యామ్యంగా అందుబాటులో ఉంటాయన్నారు. జనరల్ మెడిసిన్ అనేది ఒక బ్రాండెడ్ ఔషధంతో సమానమైనదిగా ఉంటుందన్నారు. కానీ తక్కువ ధరకే ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. బ్రాండెడ్ ఔషధం లాగే ప్రయోజనాలు అందిస్తుందన్నారు. మోతాదు టాబ్లెట్ క్యాప్సిల్ ఇంజక్షన్ సిరప్ రూపంలో ఉంటుంది జనరిక్ ఔషధాల మంజూరు కోసము ప్రభుత్వ సంస్థల సహకారంతో ఇవి నడుస్తున్నవన్నారు. వీటికి బ్రాండెడ్ కంపెనీ వల్లి ప్రకటనలు అవసరం లేవుఅన్నారు. జనరిక్ ఔషధాల ధర 80 నుంచి 90% వరకు తక్కువగా ఉంటుందన్నారు. ప్రధానంగా ఆ ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో జెనరిక్ ఔషధం ముఖ్యపాత్ర పోషిస్తుంధన్నారు. కనీస ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడానికి ఉపయోగపడతాయి ప్రధానంగా హెచ్ఐవి ఎయిడ్స్ మలేరియా చేయ డయాబెటిస్ డయాబెటిస్‌కు అందుబాటులో ఉన్నాయన్నారు. అదే విధంగా ఎన్జీవోలు సహకార సంఘాలు గ్రూపుల ద్వారా ప్రజలలో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ అనిత ఉపవైద్యాధికారి ప్రశాంతి డిపిఓ పద్మ డాక్టర్ ఉమాశ్రీ శంకర్ జిల్లా ఫార్మసిస్ట్, చందన జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ఆరోగ్య కార్యకర్తలు కమలాకర్ పోచన్న, వైద్య సిబ్బంది ఆశలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చట్టాలపై విద్యార్థులకు అవగాహనా సదస్సు

**ఆసిఫాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో వాంకిడి ఆశ్రమ పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ షీటీం ఇన్చార్జి ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలపై హింస, ఈవ్టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీంను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామా జిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్త వహించాలని అన్నారు. మహిళా ఎస్సై శిరీష మాట్లాడుతూ.. వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ షీ టీం ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు, మహిళా ఎస్సై శిరీష, సిబ్బంది, షీటీం సభ్యులు స్వప్న పాల్గొన్నారు.

# 9న గోలేటి భీమన్న జాతర

**ఆసిఫాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలంలోని శ్రీశ్రీ శ్రీ గోలేటి భీమన్న స్వామి దేవస్థానం జాతర మహోత్సవం ఈనెల 09 ఆదివారం నిర్వహించబడునని ఆలయ పూజారి హన్మంతు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో జాతరకు హాజరుకాగలరని కోరారు.



# బాధితురాలికి న్యాయం చేయాలి

**జన్నారం, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

జగిత్యాల జిల్లా రాయికల్లో దళిత మహిళ అయిన ఆశావర్కర్ డ్యూటీ పూర్తిచేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా, ఒక కామాందుడు దౌర్జన్యం చేసి, బెదిరించి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆ నిందితుని పట్టుకొని వెంటనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా నాయకులు బుచ్చయ్య అంబటి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఫ్లాకార్డ్స్ పట్టుకొని నిరసన తెలిపారు. ఘటన జరిగి వారం రోజులవుతున్నా, నిందితున్ని పోలీసులు ఇప్పటి వరకు అరెస్టు చెయ్యకపోవడం దారుణం అన్నారు. తక్షణమే నిందితునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. పోలీసుల నిర్లక్ష్యం, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడంతో ఇలాంటి



ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, డిమాండ్ చేస్తున్నామన్నారు. మహిళల రక్షణకోసం తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నదన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారుల మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.




# ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

## మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిశోర్

**మంచిర్యాల, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
ఎల్ఆర్ఎస్ 2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల వారు రుసుము చెల్లించేందుకు ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత స్థాయిలో ప్రచారం చేపట్టాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిశోర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ కార్యదర్శి బుద్ద ప్రకాష్ జ్యోతి తో కలిసి ఎంపిక చేయబడిన జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రిజిస్ట్రార్లు/సబ్-రిజిస్ట్రార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ఆయా జిల్లాలో అనుమతి లేని లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులలో అర్హులైన దరఖాస్తుదారులు ఈ నెల 31వ తేదీ నాటికి పూర్తి ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం ఫీజు తగ్గించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయంపై ఫీజు చెల్లించేందుకు దరఖాస్తుదారులకు వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారం అందించి ఫీజు చెల్లించే విధంగా విస్తృత ప్రచారం చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన వారి డాక్యుమెంట్లు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్. 2020 పథకంలో అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము చెల్లించే విధంగా జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు సమయంలో దరఖాస్తుదారుల మొబైల్ నంబర్, చిరునామా వివరాలు తీసుకోవడం జరిగిందని, వారికి ఫోన్ కాల్ చేసి రుసుము చెల్లింపు వివరాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. రుసుము చెల్లింపుదారులు సాంకేతిక సమస్య కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా పరిష్కరించి రుసుము చెల్లింపు ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, లక్షెట్టిపేట సబ్-రిజిస్ట్రార్లు ప్రియాంక, సాయికుమార్, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## తాగునీటి పరిష్కారంపై గ్రామసభ



**ముథోల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్‌లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి శివకుమార్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వ హించారు. రాబోయే వేసవి కాల దృశ్య గ్రామంలో ప్రజలకు తాగు నీటి సమస్యపై తలెత్తకుండా నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామంలో బోరు మోటర్లకు ఎప్పటికప్పుడు మరమ్మతులను చేస్తున్నామ న్నారు.నీటి సమస్య పైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. దింతో నాయ కులు మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులు గ్రామంలో ఎక్కడేక్కడే నిలిచి పోయాయని పేర్కొన్నారు. నీటి సమ స్య కై ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీ,మాజీ ఎంపీటీసీ దేవోజి భూమేష్, నాయకులు తాటివార్ రమేష్, అజీజ్, విశ్వంబర్, లవన్, గ్రామస్తులున్నారు.

## ఇద్దరికి జరిమానా..

**మంచిర్యాల, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
అక్రమంగా షెడ్డు కూల్చివేసిన కేసులో మందమర్రి మండలం రామకృష్ణాపూర్ కు చెందిన జాడి రాజేష్, మల్లయ్యకు 6వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చినట్లు సీఐ ప్రమోదరావు శుక్రవారం తెలిపారు. మంచిర్యాలకు చెందిన లక్ష్మణరావు 330 సర్వే నెంబరులో షెడ్ నిర్మించగా కూల్చి వేసినట్టు పే ర్కొన్నారు. నేరం రుజువు కావడంతో జరిమానా విధించారు.

# ఉపముఖ్యమంత్రికి కలిసిన మాజీ ఎమ్మెల్యే

**ముథోల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్‌లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, గాంధీ భవనంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి మహేష్ కుమార్ గౌడ్‌ను శుక్రవారం ముథోల్ మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రికి ముథోల్ నియోజకవర్గంలో ఉన్న గ్రామ పంచాయతీ పనుల పెండింగ్ బిల్లులు, సిడిపి, ఎస్‌డిఎఫ్ నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి ముథోల్ యోజకవర్గంలోని పార్టీ పరిస్థితుల గురించి చర్చించినట్లు ఆయన తెలిపారు.



మాజీశాసనసభ్యులు వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



### జిల్లాలో అవసరాలకు సరిపడా
# ఇసుక లభ్యతకు చర్యలు
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనులు, ప్రజల అవసరాలకు సరిపడా ఇసుక లభ్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్‌లో జిల్లా పంచాయతీ, టి.జి.ఎ.టి.డి.సి., భూగర్భజల, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన భవనాలు, సి.సి. రోడ్లు ఇతర నిర్మాణ పనులతో పాటు ప్రజలకు గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక లభ్యతను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఎ.ఐ.డి.సి. ప్రాజెక్టు అధికారి శ్రీకాంత్, భూగర్భ జల శాఖ అధికారి ఎం.దివ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి స్వామి, విజయ్ భాస్కర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 290 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



## లారీ డ్రైవర్, ఓనర్, బియ్యం సరఫరాదారులపై కేసు నమోదు

**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
బోరజ్ బస్టాండ్ ఎన్‌హెచ్ 44 వద్ద పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీలో 290 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుబడింది. ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జైనథ్ సీఐ డి. సాయినాథ్,ఎస్సై వి.పురుషోత్తం, పోలీస్ సిబ్బంది శుక్రవారం బోరజ్ బస్టాండ్ ఎన్ హెచ్ 44 వద్ద వాహనలు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో హైదరాబాద్ నుంచి మధ్యప్రదేశ్‌లోని బాలాగట్‌కు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం లారీని పట్టుకున్నారు. ఈ బియ్యం విలువ సుమారు రూ.15 లక్షల వరకు ఉంటుందని సీఐ సాయినాథ్ తెలిపారు. లారీ డ్రైవర్ తర్, లారీ ఓనర్ ఎండీ. నజీమ్, బియ్యం సరఫరా చేస్తున్న నాగనాథ్, షఫీలపై కేసు నమోదు చేశామన్నారు. లారీని పట్టుకున్న ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ డి.సాయినాథ్, ఎస్సై పురుషోత్తం సిబ్బందిని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అభినందించారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

**బెజ్జూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియమితులై మొట్టమొదటిసారి బెజ్జూర్ మండల కేంద్రానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలంను బెజ్జూరు మండల బిజెపి నాయకులు కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలి

**ఉట్నూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
విద్యార్థినులు డిగ్రీతో చదువు ఆపి వేయకుండా ఉన్నత చదువులు చదవడంతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా సూచించారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం కేబీ కాంప్లెక్స్‌లోని డిగ్రీ కళాశాలతో పాటుగా ఐటీఐ కాలేజీలో నిర్వహించారు. డిగ్రీ కాలేజ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, ట్రైనీ కలెక్టర్ అభినవ్ పాల్గొన్నారు. పీఓ రాకతో విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఓ మాట్లాడుతూ శతాబ్దాలుగా మన వారసత్వం, సంస్కృతి, సంప్రదాయాలు మహిళలను ఆదిశక్తిగా ఆరాదిస్తూ గౌరవిస్తున్నాయని పేర్కొన్నారు. నవ సమాజ స్థాపనకు లింగ సమానత్వపు స్ఫూర్తి పెంపొందించాలని, మహిళలు అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారని కొనియాడారు. చదువును డిగ్రీతో ఆపేయకుండా కొనసాగించాలని, మీకు నచ్చిన రంగంలో ఉద్యోగం సాధించాల న్నారు. భవిష్యత్‌లో వారియర్లుగా, ధైర్య సాహసాలు ప్రదర్శించిన మహిళలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని పేర్కొన్నారు. అంతకు ముందు పీఓను సన్మానించారు. అదే విధంగా ఐటీఐ కాలేజ్ శ్రామిక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫుడ్ ఫెస్టివల్ చేపట్టారు. రకరకాల తినుబండారాలను విద్యార్థులు స్వయంగా తయారు చేసుకొని తీసుకువచ్చారు. స్థానిక టీటీడీడబ్ల్యూ ఆర్డీసీ కాలేజ్ మహిళ సిబ్బందిని పిలిచి సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ సిబ్బంది, ఐటీఐ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఆయా కాలేజీల లెక్చరర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థుల ఆరోగ్యం పట్ల
# ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ - బెల్లంపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో రాత్రి బస**





**బెల్లంపల్లి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి గృహాన్ని బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి సందర్శించి తరగతి గదులు, వంటశాల, భోజనశాల, ఆర్. ఓ. ప్లాంట్, విద్యార్థుల గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పనులు చేపట్టి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరి గోడ, అదనపు గదులు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు ఉదయం విద్యార్థుల ఆరోగ్యం కోసం వ్యాయామం, ధ్యానం చేయాలని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యా బోధన, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వసతి గృహంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోచయ్య, ప్రిన్సిపల్ శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

## అక్రమంగా తరలిస్తున్న
# పశువుల పట్టివేత



**కుభీర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్రలోని హిమాయత్‌నగర్ నుంచి కుభీర్ వైపునకు తరలిస్తున్న గోవులను శుక్రవారం కుభీర్, ఎస్ఐ రవీందర్ పట్టుకున్నారు. బూలరో పికప్ ఎంహెచ్ 29బిఈ5846 వాహనంలో 10 ఎద్దులు 2 గేదె పిల్లలుతరలిస్తుండగా కుభీర్ ఎస్ఐ రవీందర్ సిబ్బందితో కలసి విధులు నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. షేక్ ఫయాజ్, షేక్ అమీన్, షేక్ యూనిస్, అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా గోవులను తరలిస్తున్న విరిపై కేసు నమోదు చెసినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

**లక్షెట్టిపేట, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. లక్షెట్టిపేట మండలంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# యూడిఐడీపై అవగాహన కల్పించాలి

**యూడిఐడీ ద్వారా ఉపయోగాలను తెలియజేయాలి - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా సదరం యూడిఐటీపై సంబంధిత అధికారులు, దివ్యంగులు, వైద్యాధికారులులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశవ్యాప్తంగా వికలాంగుల కోసం జాతీయ డేటాబేస్‌ను రూపొందించే ఉద్దేశ్యంతో యూడిఐడీఉపథకం అమలు చేయబడుతోందనీ, యూడిఐడీప్రాజెక్ట్ కింద, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాలు నోటిఫై చేసిన సమర్థ వైద్య అధికారుల ద్వారా వికలాంగులకు వైకల్య ధృవీకరణ పత్రాలు , ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు జారీ చేయబడతాయనీ ప్రభుత్వ ప్రయోజనాలను వికలాంగులకు అందించే వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యాన్ని ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని యూడిఐడీ కార్డు నమోదు ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సదరం సర్టిఫికెట్ కొరకు వచ్చే ప్రజలు యూడిఐడీ కార్డు నమోదు చేసుకోవాలన్నారు. యూడిఐడీ కార్డు కొరకు మొబైల్ నుండి గాని, మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గతంలో మాదిరి కాకుండా నేరుగా పోస్టు ద్వారా దరఖాస్తుదారులకు ఈ కార్డు చేరడం జరుగుతుందన్నారు. యూడిఐడీ కార్డు నమోదు పై వీవోఏ, సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఈ యూడిఐడీ కార్డు ద్వారా ఇతర రాష్ట్రాల్లో కూడా లాభం పొందుతారని తెలిపారు. అనంతరం మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు గూగుల్ మీట్ ద్వారా అవగాహనా కల్పించారు. ఈ సమావేశంలో పిడి రవీందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్, మిల్కా, రిమ్స్ డైరెక్టర్ దివ్యంగుల కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఏటీగూడలో సీసీ రోడ్డు
# పనులు ప్రారంభం

**బెజ్జూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని ఏటి గూడ గ్రామములో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం సిసి రోడ్డు పనులను బిజెపి నాయకులు ప్రారంభించారు. ఏటి గూడ గ్రామ ప్రజలకు వర్షాకాలంలో ఇబ్బందుల దృశ్య ఎమ్మెల్యే రోడ్డు మంజూరుకు కృషి చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఎన్ఆర్ఈజీఎస్ కేంద్ర ప్రభుత్వం నిధులతో అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు ఉమ్మెర బాలకృష్ణ, మాజీ సర్పంచ్ గూడ రాకేష్, నెల్లి మహేష్ ,తొర్రెం జలపతి, ఇప్పకాయల శంకర్, నెల్లి పుష్ప, తునికి నాగక్క, జక్కం పద్మ, జక్కం పోశయ్య, లింగన్న, పంబాల అశోక్, టాకిరే వెంకటేష్, జక్కం రవి, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

---



# అభివృద్ధి పనులను వేగిరం చేయాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ - ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలి**
**- వేసవిలో నీటి సమస్య రాకుండా చూడాలి - చెన్నూరు ఎమ్మెల్యే వివేక్**

**మంచిర్యాల, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
అభివృద్ధి పనులను వేగవంతం చే యాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ మావేశ మందిరంలో జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులకు ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా చెన్నూర్ నియోజకవర్గ శాసన సభ్యుడు గడ్డం వివేక్ హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చెన్నూర్ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు తదితర అంశాలపై చర్చించారు. వేసవికాలంలో పంటలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేందుకు సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. మిషన్ భగీరథ, అమృత్ 2.0 పథకాల ద్వారా వేసవిలో ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీటిని నిరంతరాయంగా అందించాలన్నారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయ తీలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను ఇంటింటి నుండి సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. ఆస్తి పన్ను వసూలు ప్రక్రియను వందశాతం పూర్తి చేసేలా చూడాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లి గ్రా మాల్లో అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. వేసవిలో విద్యుత్ అంతరాయం, తా గునీటి ఎద్దడి నెలకొనకుండా చర్యలు చేపట్టాలన్నా రు. వ్యవసాయ, ఉపాధిహామీ కూలీలు ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న సమయంలో పనులు చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యం, గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, అధికారులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు సకాలంలో
# పోషకాహారం అందించాలి

- న్యూట్రిషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరైన పోషణ - ఆరోగ్య తెలంగాణ సమన్వయ సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం

**మంచిర్యాల, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం డైట్, చార్జీలను పెంచడం జరిగిందని, నూతన మెను ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా న్యూట్రిషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరైన పోషణ - ఆరోగ్య తెలంగాణ సమన్వయ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం కొరకు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తుందని, ఈ క్రమంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సకాలంలో మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో శారీరక, మానసిక ఎదుగుదల లోపం గల పిల్లలను గుర్తించి వారికి సకాలంలో పౌష్టికాహారంతో పాటు అవసరమైన మందులను అందిస్తూ సాధారణ స్థితికి తీసుకురావాలని, క్రమంగా తప్పకుండా విద్యార్థుల ఎత్తు, బరువు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు రక్తహీనత, ఆర్.బి.ఎస్.కె. పరీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ-స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమం దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ. శ్రీధర్, ప్రోగ్రాం అధికారి అనిల్, సి.డి.పి.ఓ.లు విజయలక్ష్మి, స్వరూపారాణి, జిల్లా సమన్వయకర్త బి.రజిత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తబండ్లను అడ్డుకుని నిరసన



**కాసిపేట, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మున్సిపాలిటీ నుంచి కాసిపేట మండలంలోని సోమగూడెం 1వ గని సమీపంలో చెత్తను పారేయడానికి వచ్చిన చెత్తబండ్లను శుక్రవారం స్థానిక యువకులు అడ్డుకుని నిరసన తెలిపారు. గత కొంత కాలంగా బెల్లంపల్లి చెత్తను కాసిపేట పరిసర ప్రాంతాల్లో పడేయడాన్ని నిరసిస్తూ ఆందోళనలు చేస్తున్నారు. మళ్లీ శుక్రవారం చెత్త వాహనాలను తీసుకుని వస్తుండగా సోమగూడెం టోల్‌గెట్ వద్ద స్థానికులు చెత్త వాహనాలను అడ్డుకుని నిరసన తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో చెత్తను పారవేయకుండా 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సోమగూడెంలో చెత్తను పడేయడానికి రావడం ఏంటని ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న కాసిపేట ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికులను సముదా యించేందుకు చూడగా యువకులు చెత్త ట్రాక్టర్ టైర్లలో గాలి తీయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం పోలీసులు బెల్లంపల్లి మున్సిపల్ కమీష నర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. చెత్తను సోమగూడెంలో పడేయమని కమీషనర్ చెప్పడంతో ఆందోళన విరమించారు.

## ఎంసీసీలో అగ్ని ప్రమాదం.. పెద్ద ఎత్తున ఆస్తి నష్టం



**మంచిర్యాల, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎంసీసీ లోపల శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఎంసీసీలో అద్దెకు ఉంటున్న ఎన్‌జీవో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌కేజీఎస్ సంగ్ సంస్థకు సంబంధించిన గౌబర్ గ్యాస్‌కు వాడేపై కప్పులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. పెద్ద ఎత్తున మంటలు ఎగసి పడ్డాయి. దీంతో ఆకాశ పొగతో కమ్మివేసింది. సమాచారం అందుకున్న మంచిర్యాల అగ్ని మాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో సం-ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఎంసీసీ క్వార్టర్స్‌లో ఓ బిల్డింగ్‌ను అద్దెకు తీసుకొని గత ఐదు సంవత్సరాలగా ఇక్కడ నిర్వహణ కొనసాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనుమతులు లేకుండా ఇలాంటి ప్లాస్టిక్ ఫర్నిచర్ నిలువ ఉంచారాదని, ఒకవేళ ఇక్కడ పెట్టాల్సి వస్తే తప్పనిసరిగా వారి అనుమతులు తీసుకొని జాగ్రత్తలు పాటించాలని నిర్వాహకులకు అగ్నిమాపక సిబ్బంది సూచించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో లీడింగ్ ఫైర్ మెన్ అరుణ్ కుమార్, డ్రైవర్ ఎంఎ రహీమ్, ఫైర్ మెన్ రాజేందర్, రమేష్, శ్యామ్ సుందర్ మంటలను ఆర్పివేశారు.

## మెను ప్రకారం భోజనం అందించాలి



**జైపూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని డీఈవో యాదయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని టేకుమట్ల ప్రభుత్వ పాఠశాల, కుందారంలోని జిల్లా పరిషత్ పాఠశాల, శెట్‌పల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. టేకుమట్ల ప్రాథమిక పాఠశాలలో మ ధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కిచెన్ రూం పరిశుభ్రంగా ఉండాలన్నారు. అనంతరం కుందారం, శెట్‌పల్లిలోలోని పాఠశాలలను సందర్శిం చారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యా ర్థులు చదువు విషయంలో అశ్రద్ధ చేయవద్దని, చదువుకుంటేనే ఎన్నో ప్ర యోజనాలుంటాయని సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.



## నిర్ణీత గడువులోగా అన్ని రకాల
# పన్నులను వసూలు చేయాలి
### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
మున్సిపాలిటీలలో నిర్ణీత గడువులోగా అన్ని రకాల పన్నులను వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్ని మున్సిపాలిటీలలో వాణిజ్య, వ్యాపార, ఆస్తి, తదితర పన్నుల వసూలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ వంద శాతం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ వాణిజ్య సముదాయాల అద్దెలను వసూలు చేయాలన్నారు. ఎక్కువగా అద్దె బకాయిలు పేరుకపోయిన దుకాణాలను సీజ్ చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్లతో సహా అధికారులందరూ క్షేత్రస్థాయిలో వెళ్లి పన్నుల వసూలు తీరును పర్యవేక్షించాలి సూచించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ పాఠశాలల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల మౌలిక సదుపాయాల కల్పనా మరమ్మత్తుల కొరకు విడుదలైన నిధుల ద్వారా ఆయా పాఠశాలల్లో అవసరమగు మరుగుదొడ్లు, వంటగదులు, ఫ్లోరింగ్, నీటి ట్యాంకులు, బోర్డులు, ప్రహరీ గోడ గేట్ల గ్రీల్స్, తదితర మరమస్తులను పూర్తి చేయాలన్నారు. నిధులను వృధా చేయకుండా అవసరమైన మేరకు పనులను పూర్తి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులకు వివాహిత బలి

**మంచిర్యాల, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
అత్తింటి వారి అదనపు కట్నం వేధింపులు భరించలేక హాజీపూర్ మండలానికి చెందిన లావణ్య (23) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సురేష్ శుక్రవారం తెలిపారు. భర్త అతని తల్లిదండ్రులు వివాహమైన 3 నెలల నుంచి అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తూ వస్తున్నారు. ఈ విష యంలో పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగింది. ఈ క్రమంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు.

# హెచ్‌ఎంను అడ్డుకున్న విద్యార్థులు





- రోజూ ఆలస్యంగా వస్తున్నారని ఆరోపణ
- తరగతులు బహిష్కరించి విద్యార్థుల నిరసన
- ధన్నూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఘటన

**బోథ్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
ప్రతి రోజూ ప్రధానోపాధ్యాయుడు పాఠశాలకు ఆల స్యంగా వస్తుండటంతో విద్యార్థులు అతడిని గేటు వద్దే అడ్డుకు ని నిరసన తెలిపారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఇవాళ తరగతులను బహిష్కరించిన పదో తరగతి విద్యార్థులు హెడ్ మాస్టర్ను గేటు బయటే అడ్డుకున్నారు. అనంతరం క్లాస్ రూమ్ బయటే కూర్చుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయుడు సమయానికి రావడం లేదని, పలు సమస్యలను చెప్పినా పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆరోపించారు. ఈ విషయమై ఎంఈవోను వివరణ కోరగా పూర్తి వివరాలు తెలుసుకొని విచారిస్తామని తెలిపారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న అంగన్వాడీ టీచర్

**ముథోల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
తానూర్ మండలం మొగిలి గ్రామంలోని అంగన్వాడీ టీచర్ వాణీ ఉత్తమ సేవలకు శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్, సీడీపీఓ సరోజినీ, సూపర్ వైజర్లు అనిత, మీనాక్షి, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిర్మల్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్ 11కేవీ లైన్ పక్కన గల మిషన్ భగీరథ పైప్ లైన్ మరమత్తుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-2 ఏఈ సంజీవ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఉదయం 06: 30 గంటల నుండి 8: 00 గంటల వరకు ఆదర్శనగర్, రాం నగర్, గాయత్రీ పురం, అస్రాకాలనీ, మౌలానా ఆజాద్ నగర్ (ఈద్గాం) భాగ్యనగర్, ఫిష్ మార్కెట్, సిద్ధాపూర్ ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కోళ్ల మృతి దురదృష్టకరం



**ముథోల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
విష ప్రభావానికి గురై భైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పునేందర్ అనే రైతుకు చెందిన 2వేల కోళ్ళు మృతి చెందాయి. శుక్రవారం గ్రామానికి చేరుకున్న ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఘటనపై ఆరా తీశారు. రైతుకు అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించారు. ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని, సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలన్నారు.

## ఆకట్టుకున్న 'అంబేడ్కర్' నాటకం

**నెన్నెల, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలు, లక్ష్యాలు అందరికీ తెలిసేలా స్ఫూర్తివంతంగా మండల కేంద్రంలో రాత్రి నిర్వహించిన నాటక ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, అంబేడ్కర్ సంఘం నాయకుల సౌజన్యంతో హైదరాబాద్‌కు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జీవితచరిత్రను సంఘం శరణం గచ్ఛామి పేరుతో ప్రదర్శించారు. ఇప్పటి వరకు అకాడమీ ద్వారా తెలంగాణలో 722 ప్రదర్శనలు ఇచ్చినట్లు అకాడమీ డైరెక్టర్ శివరప్రసాద్, రచయిత దేవరాజ్, సెక్రెటరీ జగ్గరాజు తెలిపారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం నాయకులు దుర్గం మల్లేశ్, గట్టు బానేశ్, సిద్ధార్థ, రాంమూర్తి పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు



- అక్రమంగా డోర్ నెంబర్‌లు ఇస్తే వేటు తప్పదు
- ఇంటి నిర్మాణ అనుమతుల్లో ఇబ్బంది పెట్టొద్దు
- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి..
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్
- మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం

**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని, అక్రమాలకు పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హెచ్చరించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురపాలక సంఘ అధికారులు ఇష్టం వచ్చినట్లు డోర్ నెంబర్లు ఇవ్వడం వల్ల ప్రభుత్వ భూములు సైతం ఆక్రమణకు గురవుతున్నాయని తెలిపారు. ఒక్కో ఇంటికి 10 నుంచి 11 డోర్ నెంబర్లు కూడా ఇస్తున్నారని, ఒక్కసారి డోర్ నెంబర్లు ఇచ్చిన తర్వాత వాటిని తొలగించడం కూడా కష్టమవుతుం దన్నారు. అక్రమంగా డోర్ నెంబర్లు ఇస్తే సంబంధిత సిబ్బందిని సస్పెండ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇక ఇంటి నిర్మాణ అనుమతుల్లో సైతం అధికారులు ముప్పు తిప్పలు పెడుతున్నారని, అవసరమైన అన్ని పేపర్లు ఉంటే వెంటనే అనుమతులు ఇవ్వాలన్నారు. వేసవిలో మంచినీటి సమస్య ఎక్కడెక్కడ ఉందో గుర్తించి వాటిని పరిష్కరించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పట్టణ అభివృద్ధిలో వార్డు అధికారులు దృష్టి సారించా లని, ప్రధానంగా ఏ వార్డులో ప్రభుత్వ భూములు అ క్రమాలకు గురైనా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా ఆ వార్డు అధికారులదే బాధ్యత అని తెలిపారు. సమావే శంలో మునిసిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, డీఈలు, ఏఈలు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారు.

## గిరిజనులు తాగు నీటి కోసం పడుతున్న కష్టం ఇవీ

### తాగునీటి కష్టాలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ట్వీట్



**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
మండుటెండలు రాకముందే.. తెలంగాణ వ్యాప్తంగా తాగు నీటి కష్టాలు మొదలయ్యాయి. ఈ తాగునీటి కష్టాలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం చింతకర్ర గ్రామ గిరిజనులు తాగు నీటి కోసం పడుతున్న కష్టం ఇది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి పాలన నాటి నీటి గోస దృశ్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల మళ్ళీ చూస్తున్నామని మండిపడ్డారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వేసవి వేళ మారుమూల ప్రజలకు శాపంగా మారిందని పేర్కొన్నారు. భుజాలు కాయలు కాసేలా బిందెలు మోస్తూ, వాగులు, వ్యవసాయ బావుల నుండి నీళ్ళు తెచ్చుకునే దుస్థితిని కల్పించింది. పథకాలు అమలులో వైఫల్యం.. పరిపాలనలో వైఫల్యం.. చివరకు కేసీఆర్ ప్రారంభించిన మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## ఇందారం ఓపెన్‌కాస్ట్‌ను సందర్శించిన విద్యార్థులు




**ఇందారం, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఇందారం ఓపెన్ కాస్ట్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందారం విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. ఓపెన్ మైన్ కాస్ట్ నుండి బొగ్గు తవ్వకాన్ని సరఫరా విధానాన్ని తెలుసుకునే అవకాశం ఈ సందర్భంగా విద్యార్థులకు కలిగింది. 150 మీటర్ల నుండి బొగ్గును తవ్వి తీయడం దాన్ని పంపిణీ చేస్తున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించి విద్యార్థుల అవగాహన చేసుకున్నారు. ఓపెన్ కాస్ట్ మేనేజర్ జి.రవికుమార్ గారు మాట్లాడుతూ ఇక్కడ ఉత్పత్తి అవుతున్న బొగ్గు చాలా ప్రామాణికంగా ఉందని, దేశవ్యాప్తంగా ఇక్కడి నుండి పంపిణీ జరుగుతుందని విద్యార్థులకు తెలిపారు. మూడు షిఫ్టుల ద్వారా కార్మికులు పనిచేస్తూ నిత్యం పనిచేస్తున్నారని తెలిపారు. కార్మికుల భద్రత కోసం అనేక రకాల నిబంధనను పాటిస్తున్నామని భవిష్యత్తులో విద్యార్థులు కూడా ఇలాంటి గనుల్లో పనిచేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఓపెన్ కాస్ట్ వ్యూ పాయింట్ నుండి విద్యార్థులు ఆసక్తికరంగా బొగ్గు తవ్వకాన్ని పరిశీలించారు. అలాగే అండర్ గ్రౌండ్ మైనింగ్ కూడా పరిశీలన చేశారు. సింగరేణి కాలరీస్ బొగ్గు ఉత్పత్తిలో పాటిస్తున్న నిబంధనల గురించి విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. రమాదేవి, జి. సంధ్యారాణి, పి. మంజుల, ఎన్. పద్మ, కె. రమేష్, గోపగాని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దృష్టికి సీసీఐ విషయం

**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి ఆదిలాబాద్ సీసీఐ విషయాన్ని జిల్లా మాజీ మంత్రి జోగు రామన్న తీసుకువెళ్లారు. కేసీఆర్ నాయకత్వంలో శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి జోగు రామన్న సీసీఐపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు ఎన్నో వేల కుటుంబాలకు ఆధా రంగా నిలిచిన సీసీఐ పరిశ్రమలోని వస్తువులను తుక్కు కింద అమ్మేయడాన్ని సమావేశంలో ప్రస్తావించారు. జిల్లాలో కాంగ్రెస్ గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**బోథ్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
మండలంలోని చింతగూడ గ్రామా నికి చెందిన గేడం వినోద్ కుమార్ నిర్మల్ ప్ర భుత్వ ఆసుపత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పనిపాట లేకుండా సారాయి తాగుతు న్నావంటూ తండ్రి మందలించడంతో వినోద్ పురుగు మందు తాగాడు. ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగొచ్చాడు. నాలుగురోజుల క్రితం మళ్లీ ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

## 10 వరకే పత్తి కొనుగోలు

**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సీసీ ఐ ద్వారా ఈనెల 10 వరకే రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయనున్నట్లు ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి గజానంద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్ లైన్ లో పత్తి పంట వివరాలు, డేటా కలి గిన రైతుల వద్ద మిగిలిన నాణ్యమైన పత్తిని మాత్రమే సీసీఐకి విక్రయించుకోవాలని పత్తి రైతులను తెలిపారు. ఈ విషయం రైతు సోదరులు గమనించి సీసీఐ, వ్యవసాయ మార్కెట్ కమిటీకి సహకరించాలని ఆయన కోరారు.

## హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలి

**బోథ్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
విధులకు సక్రమంగా హాజరుకాని దన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని టీజీవీపీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కొట్టూరి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడిని కోరితే పట్టించుకోవడం లేదన్నారు.

## నాణ్యతో కూడిన రుచికరమైన
# భోజనం అందించాలి

■ వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి ■ టెన్త్ విద్యార్థులు ఒత్తిడికి లోనుకావొద్దు
■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ■ కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ







**ఇంద్రవెల్లి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

పదో తరగతి విద్యార్థులు కష్టపడి మంచి మార్కులు సాధించి ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేజీబీవీ పాఠశాలను శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యంతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. వండుతున్న వంటను పరిశీలించి రుచులు చూశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్య విషయాలపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలకు కంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని విద్యార్థులు కలెక్టర్‌ను కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాఠశాలకు చెందిన స్థలాన్ని కొలతలు తీసుకుని ప్రత్యేక హద్దులు ఏర్పాటు చేయాలని అందుబాటులో ఉన్న రెవెన్యూ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని క్రిసెంట్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రతీ గురువారం మధ్యాహ్నం భోజనం అనంతరం అందించాలని అన్నారు. ఎండాకాలం దృష్ట్యా ఆశ వర్కర్స్ ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనం తయారీ తీరును పరిశీలించి అన్నం రుచి ఎలా ఉందో తిని చూశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనం, పాలు, స్టోర్ రూమ్ లో ఉన్న సరకులను, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఇంకా వారం, పది రోజుల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని, అందుకు బాగా చదువుకోవాలని విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, పదిలో మంచి ఉత్తీర్ణత సాధించి, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డీఆర్డీవో రాథోడ్ రవీందర్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో భాస్కర్, గిర్దావర్ మెస్రం లక్ష్మణ్, అధికారులు, తదితరులు ఉన్నారు.

---

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
## మహిళా దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒకరోజు ముందుగా శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. అకాడమిక్ కార్యక్రమాలలో భాగంగా ఏటానిర్వహిస్తున్నట్లుగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి కృషి.. బెల్లంపల్లి తహసిల్దార్ జోష్న..బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వివిధ విభాగాలలో మరిన్ని వనరులు సమకూర్చు కోవలసిన ఆవశ్యకత గురించి తనకు ప్రిన్సిపాల్ వివరించారని.. ఈ మేరకు తన వంతు కృషి చేస్తానని తహశీల్దార్ జోష్న హామీ ఇచ్చారు. డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ, మహిళా విద్యార్థులు, అధ్యాపకులు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అభివృద్ధిని సాధించాలంటే మహిళలు కీలకం..సమాజంలోని అన్ని రంగాలు అభివృద్ధిలో మహిళలు అత్యంత కీలకమని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అన్నారు.

---

# ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్



**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభి నవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి, పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలన్నారు. షిఫ్టుల వారీగా భద్రతను పర్యవేక్షించాలని తెలిపారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, వైఎస్ఆర్సిపి పార్టీల ప్రతినిధులు గాజుల రవికుమార్, కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, మహమ్మద్ నయీమ్, నరేష్ లు, భద్రతా సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సారంగాపూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

మలక్ చించోలి గ్రామంలో శ్రీ వందన హాస్పిటల్ దుర్గాప్రసాద్ ఎండి ఫిజీషియన్, మేనేజ్మెంట్ వల్ల కొండ సురేష్, సతీష్ కుమార్ మైన శేఖర్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన 300 రోగులకు డా, దుర్గాప్రసాద్ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కాల్వ నరేష్, అంబటి గంగాధర్, కార్తీక్ గుండ రమేష్, హాస్పటల్ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.



---



## ప్రభుత్వ పాఠశాలల
## అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**వాంకిడి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం ప్రధానమంత్రి శ్రీ పథకంలో భాగంగా ఎంపికైన వాంకిడి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పాఠశాల అదనపు తరగతుల నిర్మాణ స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా వాంకిడి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో రూ. 3. 25 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. అదనపు తరగతి గదుల నిర్మాణానికి స్థలం సరిపోవడం లేదని మండల ప్రత్యేక అధికారి, మండల విద్యాధికారి శివచరణ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ వెంట ఆర్డీవో లోకేశ్వరరావు,ఎంపీడీవో, తహసీల్దార్, మండల పంచాయతీ అధికారి, అధికారులు పాల్గొన్నారు.

---

# మహిళలు అన్నిరంగాలలో ఉన్నతంగా ఎదగాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని శివాజీ చౌక్ నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా ఊపి ప్రారంభించారు. బేటి బచావో బేటి పడావో, మహిళా సాధికారిక నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలందరూ స్వశక్తితో జీవితంలో ఉన్నతంగా ఎదగాలని తెలిపారు. నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని అన్నారు. ప్రత్యేకంగా నిర్మల్ జిల్లాలో ఉన్నత స్థాయిలో అధికారులందరూ మహిళలే ఉన్నారని, ఇది చాలా గొప్ప విషయం అని తెలిపారు. మహిళా సాధికారితకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలుపరుస్తున్నాయని, అర్హులైన వారందరూ పథకాలన్నింటినీ ఉపయోగించుకొని ఆర్థికంగా బలపడాలన్నారు. ఆడపిల్లల కోసం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం అమలు పరిచి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా గత 45 రోజుల నుంచి జిల్లాలో పలు కార్యక్రమాల ద్వారా మహిళల హక్కులు, చట్టాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళల రక్షణకు తోడ్పడే పలు హెల్ప్ లైన్ నెంబర్లపై అన్ని విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మహిళలు పురుషుల కంటే ఏమీ తక్కువ కాదని, నేటి సమాజంలో అంతరిక్ష రంగంలో కూడా మహిళల భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. విద్యార్థులంతా చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. మెరుగైన కుటుంబ నిర్మాణం అనేది మహిళ మీద ఆధారపడి ఉంటుందన్నారు. జిల్లాలో జీవితంలో మహిళల ప్రాముఖ్యతపై పురుషులచే వ్యాస రచన పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాలో మహిళలకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జి. రాధిక, ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎసిడిపిఓ లు నాగలక్ష్మి, నాగమణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, మెప్మా పీడీ సుభాష్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మిషన్ శక్తి కోఆర్డినేటర్ సరిత, ఎస్ హెచ్ జి మహిళలు, ఎన్ సి సి విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, ఎఎన్ఎం, ఆశాలు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.





## మహబూబ్ ఘాట్‌లో బొలెరో వాహనం బోల్తా
### ఇద్దరికి గాయాలు

**సారంగాపూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
మండలంలోని రాణపూర్ గ్రామ సమీపంలో గల మహబూబ్‌ఘాట్‌లో శుక్రవారం బోలెరో వాహనం బోల్తా పడి ఇరువురికి గాయాలు అయినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ నుండి టిఎస్ 18 టి 7655 నెంబర్ గల బొలెరో పికప్ వాహనంలో ఇంజన్ అయిల్ బాటిల్స్ లోడ్ చేసుకొని నిర్మల్‌కు వస్తుండగా.. ఘాట్ దిగుతున్న సమయంలో డ్రైవర్ అతివేగంగా నడిపాడు. దీంతో అదుపుతప్పి వాహనం లోయలో పడిపోయింది. ఈ ఘటనలో గాయపడ్డ డ్రైవర్ కైలాస్, అన్న నిఖిల్ ను చికిత్స నిమిత్తం నిర్మల్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇసుక లారీ పట్టివేత



**జైపూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
జైపూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామ శివారు నుంచి అక్రమంగా తరలిస్తున్న లారీ, జేసీబీని స్వాధీనం చేసుకున్నామని సీఐ రాజకుమార్ శుక్రవారం పేర్కొన్నారు. వాటిని స్వాధీనం చేసుకొని జైపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే పోలీసులకు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం

**కాగజ్‌నగర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మి నరసింహం, అకడమిక్ కో-ఆర్డినేటర్ డి.జనార్ధన్, అధ్యాపకులు ఎం.రాజేశ్వర్,వి.దేవేందర్,బి.వెంకటేశం, మహేశ్, డా.టేమాజి,సంతోష్ పాల్గొన్నారు.



# విభిన్న రంగాల్లో రాణిస్తున్న మహిళలు

మహిళా దినోత్సవ వేడుకల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు





**ఆసిఫాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాసరావు మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళ పోలీస్ అధికారులు, సిబ్బందికి ముందస్తుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మహిళలు ఏదో ఒక్క రంగంలో అని కాకుండా, విద్య, వైద్య ,పారిశ్రామిక, అంతరిక్ష ఇలా అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయమని అన్నారు. అన్ని రంగాల్లోనూ మహిళలదే పోటీ అని, వారికి ఎవరు సాటి రారని కీర్తించారు. మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ, ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో, విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. పురుషుల కన్నా మహిళకే పట్టుదల ఎక్కువ అని, కృషితో ఉద్యోగాలలో మరియు ఇతర రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతంగా ఆలోచించిన మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పోలీస్ శాఖలో తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మహిళా సాధికారత తోటే అభివృద్ధి సాధ్యం అని, ప్రతి ఒక్క మహిళ కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. అనంతరం మహిళా పోలీస్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆసిఫాబాద్ సి.ఐ రవీందర్,ఎంటీఓ ఆర్ ఐ అంజన్న, ఎస్.ఐలు తేజస్విని, సౌమ్య, తిరుమల, శిరీష మరియు భరోసా కేంద్రం, షీ టీం, ఐటీ కోర్, డిసిఆర్బి, సఖి సెంటర్‌ల సిబ్బంది, మహిళ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**బెజ్జూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
గ్రామాభివృద్ధి కాం గ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీ వర్ధన్, బెజ్జూర్ మాజీ సర్పంచ్ కొండ్ర జగ్గా గౌడ్, నాయకులు రాణా ప్రతాప్ సింగ్, సిర్పూరం సదాశివ్, మిరియాలపెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం పన్ను వసూలు చేయాలి

**జన్నారం, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజల నుండి 100% పన్నులను వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులను స్థానిక ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఎంపీఓ జలంధర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో ప్రజలకు ఎల్ఆర్ఎస్‌పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వేసవి నేపథ్యంలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాల వారు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.



## పశువులను తరలిస్తున్న వ్యాన్‌ల పట్టివేత



**ఆసిఫాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, ఆదేశాల మేరకు మహారాష్ట్ర, కౌటల మండలంలోని వివిధ గ్రామాల నుండి జిల్లాలోని వివిధ అంతర రాష్ట్ర మండలాల మీదుగా హైదరాబాద్‌కు, వివిధ జిల్లాలకు అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం... టాస్క్ ఫోర్స్ అధికారులకు అందిన పక్కా సమాచారం మేరకు మహారాష్ట్రమరియు కౌటాల మండలంలోని వివిధ గ్రామాల నుండి రెండు ఐచెర్ వాహనలాల్లో ఎద్దులను తరలిస్తున్నారు అన్న సమాచారం మేరకు రెబ్బెన మండల లోని కాగ్జాజ్నగర్ ఎక్స్ రోడ్ దగ్గర లో తనిఖీలు చేస్తున్న క్రమంలో కాగాజ్నగర్ నుండి వస్తున్న రెండు వాహనాలు ఐచర్ వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న 14 ఎద్దులని పట్టుకొని వారిని విచారించగా అందులో ఉన్నటువంటీ ఎద్దులకి సంబంధించిన ఎటువంటి పాత్రలు మరియు మేడికల్ సర్టిఫికెట్ గాని వారి వద్ద ఎటువంటి అనుమతి పాత్రలు లేకపోవడం వల్ల వాటిని పట్టుకోవడం జరిగిందన్నారు. వ్యాన్ డ్రైవర్‌ను పట్టుకొనివిచరించగా డ్రైవర్ తొొట్ల పరమేశ్వర్, వ్యాన్ క్లీనర్ వెంగల్ దాస్, షైక్ మోయిన్, మహబూబ్ అందులో ఉన్న ఎద్దుల ఒక్క ఓనర్ అన్నారు. మరో ఐచర్ వ్యాన్లు డ్రైవరర్ తాండ్ర.భాస్కర్,షకీల్ సయ్యద్ వ్యాన్ ఓనర్ మరియు అందులో ఉన్న ఎద్దుల ఒక్క ఓనర్ గుర్తించి ఇందులో ఉన్న పై ముగ్గురు వ్యక్తులను 14 ఎద్దులను రెండు ఐచర్ వ్యాన్లను రెబ్బేనా పోలీస్ స్టేషన్లో అప్పగించి వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాణా ప్రతాప్ వెల్లడించారు. జిల్లాలో ఎవరు ఐన గోవుల అక్రమ రావణ చేసే వారిపై అలాగే వారికి సహకరిస్తూ ఉన్న వారి యొక్క వివరాలు తెలిచేయాలి అని అలాంటి వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అని సీఐ రాణా ప్రతాప్ తెలియచేశారు. అలాంటి వారి వివరాలు మాకు తెలియచేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచాభాడుతాయి. టాస్క్‌లో సీఐ రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్, పీసి రమేష్, దేవేందర్, సంజీవ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిచ్చుకల కోసం వరికుచ్చులు



**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
కనుమరుగైపోతున్న పిచ్చుకలను మళ్లీ మన ఇంటికి రప్పించే ఓ మంచి ప్రయత్నాన్ని నిర్మల్ మండల మహిళా సమాఖ్య చేపట్టింది. వాటి పొట్ట నింపేలా, ఇంటికి లక్ష్మీకళ తెచ్చేలా వరికుచ్చుల తయారీని చేపట్టింది. నిర్మల్రూరల్ మండలం కొండాపూర్‌లో గణపతి స్వయంసహాయక సంఘం మహిళలు చేస్తున్న సమీకృతసాగులో భాగంగా పండిస్తున్న వారితోనే ఈ కుచ్చులను చేస్తుండటం విశేషం. డీఆర్డీవో విజయలక్ష్మి ఆలోచనతో ప్రారంభమైన ఈ వరికుచ్చులకు డిమాండ్ పెరుగుతోంది. నిర్మల్నుంచి హైదరాబాద్, విజయవాడ, వరంగల్, సంగారెడ్డి, సిద్దిపేట, నిజామాబాద్ తదితర జిల్లాలకూ తీసుకెళ్తున్నారు. పిచ్చుకలను రక్షించాలన్న నేపథ్యంలో వరికుచ్చుల తయారీ ఆలోచన వచ్చింది. రెగ్యులర్ కావాలంటూ హైదరాబాద్ నుంచి ఇటీవల చాలామంది ఫోన్లు చేస్తున్నారు. ఒక్కో వరికుచ్చును రూ.300కు విక్రయిస్తున్నాం. సభ్యులకు పనితోపాటు లాభం, పిచ్చుకలకూ ఆహారం అందుతోంది.

తమిళ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ కమ్ హీరో జీవి ప్రకాష్ హీరోగా తెరకెక్కిన తాజా సినిమా 'కింగ్‌స్టన్'. ఇందులో దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్నది. ఒకవైపు సంగీత దర్శకుడిగా కొనసాగుతూనే... మరోవైపు కథానాయకుడిగా సినిమాలు చేస్తుంటారు జీవీ ప్రకాష్ కుమార్. ఆయన నట ప్రయాణంలో మైలురాయి లాంటి 25వ చిత్రమే... కింగ్‌స్టన్. ఈసారి ఓ కొత్త నేపథ్యమున్న కథని ఎంచుకొని ఈ సినిమాను చేశారు. కథానాయకుడిగానే కాకుండా నిర్మాణంలోనూ పాలుపంచుకున్నారు. మరి ఈ చిత్రం ఎలా ఉంది? తెలుగు ప్రేక్షకులను మెప్పించిందా?

# సముద్ర సాహసాలతో సాగిన కింగ్ స్టన్

**కథ:**

తమిళనాడు సముద్ర తీర గ్రామంలోని తూవత్తూర్ లో జరిగే కథ ఇది. 1982లో చోటుచేసుకున్న ఓ సంఘటన ఆ ఊరి స్థితిగతుల్నే మార్చేస్తుంది. మత్స్యకారులైన ఊరి ప్రజలు సముద్రంలోకి వెళితే చాలు.. శవాలై తిరిగొస్తుంటారు. అందుకు ఆత్మలే కారణమని నమ్ముతుంది ఆ ఊరు. దాంతో సముద్రంలోకి వెళ్లడానికి ఎవరూ సాహసం చేయరు. తీరం మూసేయడంతో క్రమంగా ఊరి ప్రజలు ఉపాధిని కోల్పోతారు. ఇదే అదనుగా చేసుకున్న థామస్ (సబుమాన్ అబ్దుసమద్) ముఠా తాము చేస్తున్న అసాంఘిక కార్యకలాపాల్లోకి... ఉపాధి పేరుతో తూవత్తూర్ యువకుల్ని లాగుతారు. కింగ్ స్టన్ అలియాస్ కింగ్ (జీవీ ప్రకాష్ కుమార్) సహా కొద్దిమంది యువకులు అలా ఆ ముఠాలో చేరి పని చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఓ యువకుడు ప్రాణాలు కోల్పోవడంతో థామస్ చేస్తున్న అక్రమ వ్యవహారాలు బయటికొస్తాయి. దాంతో కింగ్ స్టన్ ఆ ముఠాని ఎదిరించి తిరిగి ఊరికొస్తాడు. ఎలాగైనా సముద్రంలోకి వెళ్లి చేపలు పట్టి ఉపాధిని పొందాలనే నిర్ణయానికొస్తాడు. తన తాత వారించినా వినకుండా స్నేహితులతో కలిసి సముద్రంలోకి బయల్దేరతాడు. వెళ్లాక ఏం జరిగింది? కింగ్ స్టన్ బృందాన్ని సముద్రంలోని ఆత్మలు ఏం చేశాయి? ఇంతకీ ఆ ఆత్మల కథేమిటి? తదితర విషయాల్నితెరపై చూసి తెలుసుకోవాల్సిందే.



**నటీనటుల పనితీరు:**

జీవీ ప్రకాష్ కుమార్ మత్స్యకార కుటుంబానికి చెందిన ఓ యువకుడిగా మంచి నటనని ప్రదర్శించాడు. ఆ పాత్రలో ఆయన ఒదిగిపోయిన తీరు కూడా సహజంగా ఉన్నది. దివ్యభారతి ఇందులో పల్లెటూరి యువతిగా డీ గ్లామర్ అవతారంలో కనిపించింది. ఆమెకి నటించే అవకాశం కూడా దొరికింది. బోసయ్య పాత్రలో అజగన్ పెరుమాళ్, థామస్ పాత్రలో సబూమాన్ ప్రభావం చూపించారు. కింగ్ స్టన్ స్నేహితుల పాత్రలూ కీలకమే. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. విజువల్స్ సినిమాకి బలాన్నిచ్చాయి. ప్రేక్షకులు కూడా సముద్రంలో ఉన్న అనుభూతికి గురిచేశాడు ఛాయాగ్రాహకుడు. జీవీ నేపథ్య సంగీతం సినిమాకి మరో హైలైట్. పాటలు మాత్రం అంతగా మెప్పించవు. నిర్మాణం ఉన్నతంగా ఉంది. దర్శకుడు ఓ కొత్త నేపథ్యాన్ని ఆవిష్కరించి ప్రేక్షకుల్ని థ్రిల్ చేశాడు. కానీ కథని చెప్పడంలోనే తడబాటు కనిపించింది. కథని ముందుకు, వెనక్కి తిప్పే క్రమంలో తెరపై ఒకేతరహా సన్నివేశాల్ని మళ్లీ మళ్లీ చూపించాడు. హారర్ అంశాలపై పట్టు ప్రదర్శించాడు కానీ, కథలోని భావోద్వేగాల్ని బలంగా ఆవిష్కరించలేకపోయాడు.

**చిత్రం:** కింగ్ స్టన్;
**నటీనటులు:** జీవీ ప్రకాష్ కుమార్, దివ్య భారతి తదితరులు;
**సంగీతం:** జీవీ ప్రకాష్ కుమార్;
**నిర్మాత:** జీవీ ప్రకాష్ కుమార్, ఉమేష్ బన్సల్;
రచన,
**దర్శకత్వం:** కమల్ ప్రకాష్

**కథ సాగిన విధానం:**

సముద్రంలో సాగే ఓ సాహసయాత్ర ఈ సినిమా. అరుదుగా తెరపై కనిపించే ఈ నేపథ్యం, దానికి తోడైన హారర్, థ్రిల్లింగ్ అంశాలు సినిమాకి కొత్తదనాన్నితీసుకొచ్చాయి. విజువల్స్ సినిమాకు హైలైట్. ప్రేక్షకుల్ని కట్టిపడేసేందుకు కావాల్సిన అన్నిరకాల సరకు, సరంజామాతోనే రంగంలోకి దిగాడు దర్శకుడు. కానీ ఈ కథని సరళంగా చెప్పడంలోనే తడబడ్డాడు. కథని ముందుకు, వెనక్కి తిప్పుతూ గందరగోళానికి గురిచేశాడు. ద్వితీయార్ధంలో చెప్పే కథతోనే సినిమా కాస్త కుదురుకున్నట్టు అనిపిస్తుంది. ప్రథమార్ధం సన్నివేశాలు దాదాపు ఊరి చుట్టూనే సాగుతాయి. 80వ దశకం నేపథ్యాన్ని ఆవిష్కరిస్తూ కథ మొదలవుతుంది. అదంతా హారర్ టెంప్లేట్‌లోనే సాగుతుంది. ఆత్మల గురించి ఊరి జనాల్లో ఉన్న భయాలు, థామస్ చేసే అక్రమ వ్యవహారాలు, కింగ్ బృందం ఎదురుతిరగడం తదితర సన్నివేశాలు ప్రథమార్ధంలో కీలకం. విరామానికి ముందు కింగ్ గాల్‌ఫ్రెండ్ రోజీ (దివ్యభారతి) నేపథ్యంలో వచ్చే ఎపిసోడ్ ఆకట్టుకుటుంది. అక్కడినుంచి ఆసక్తికరంగా మొదలయ్యే ద్వితీయార్ధంలోనే అసలు కథంతా ఉంటుంది. సముద్రంలో సాగే సాహసాలు ఒకత్తైతే, హారర్ అంశాలు మరో ఎత్తు . కథలోని మలుపులు కూడా సినిమాకి కీలకం. విజువల్స్ తోనూ, సంగీతంతోనూ భయపెట్టడంలో సెకండాఫ్ విజయవంతమైంది. లాజిక్స్ పట్టించుకోకపోతే ఆ ఎపిసోడ్స్ ఆస్వాదించవచ్చు. హారర్, అడ్వెంచర్‌స్‌కు తోడు కథ పరంగా వచ్చే అనూహ్యమైన మలుపులు కూడా మెప్పిస్తాయి. కథనం, అనువాదం పరంగా లోపాలు ఉన్నాయి. ఇదొక అరవ డబ్బింగ్ సినిమా అని అడుగడుగునా గుర్తుచేస్తూ ఉంటుంది. మొత్తంగా విజువల్స్, నేపథ్యం స్థాయిలో కథ, కథనాలతో ప్రభావం చూపించలేకపోయాడు దర్శకుడు. దాంతో ఓ అరుదైన జోనర్ కథ వృథా అయిన అనుభూతి కలుగుతుంది.

# అసౌకర్యాన్ని పట్టించుకోరు

హీరోయిన్ నటి రుక్సార్ ధిల్లాన్ 'రన్ ఆంటోని' తో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. తెలుగులో 'ఆకతాయి' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా బ్రేక్ ఇవ్వకపోగా.. నాని నటించిన 'కృష్ణార్జున యుద్ధం' సినిమాలో హీరోయిన్‌గా నటించి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా, ఆమె నటనకు విమర్శకుల నుండి సానుకూల స్పందనలు లభించాయి. అనంతరం 'ఏబీసీడీ', 'అశోకవనంలో అర్జున కళ్యాణం' సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది ఈ భామ. అయితే రుక్సార్ ధిల్లాన్ నటిస్తున్న తాజా చిత్రం దిల్ రూబా . రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటిస్తుండగా.. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో కొందరు జర్నలిస్ట్‌లు చేసిన పని రుక్సార్ కి ఆగ్రహం తెప్పించింది. తన అసౌకర్యాన్ని పట్టించుకోకుండా కొందరు జర్నలిస్ట్‌లు ఫొటోలు తీస్తూనే ఉన్నారని విమర్శించింది. నేను కంఫర్ట్‌గా లేనని చెప్పినా కూడా ఫొటోలు తీస్తారా? అంటూ జర్నలిస్ట్‌లను ప్రశ్నించింది. ప్రేమతో కూడా చెప్పాను ఫొటోలు తీయవద్దు నేను కంఫర్ట్ గా లేనని అయిన కూడా వినట్లేదు. నేను పేర్లు చెప్పలేను కానీ ఇంకోసారి ఇలా చేయకండంటూ" రుక్సార్ చెప్పింది.




**కథ:**

మల్లన్న (బ్రహ్మాజీ) ఆయన భార్య సరోజ (ఆమని) ఒక మారుమూల గ్రామంలో నివసిస్తూ ఉంటారు. మల్లన్నకి ఒక కొడుకు ..ఒక కూతురు. కొడుకు రాజు (మణి) ఆటో నడుపుతూ ఉంటాడు. కూతురు వరలక్ష్మి (ధన్య బాలకృష్ణ) ఒక కాలేజ్ లో చదువుతూ ..గవర్నమెంట్ పోస్ట్ కొట్టాలనే పట్టుదలతో ఉంటుంది. అదే స్కూల్లో పని చేసే రవి (అవసరాల) ఆమెను ప్రేమిస్తూ ఉంటాడు. మల్లన్న తండ్రి రాజయ్య (సుధాకర్ రెడ్డి) ఆ కుటుంబానికి పెద్ద తలకాయ. ఆయన ఇచ్చిన ఒక ఎకరం పొలమే మల్లన్నకు ఆధారం. ఊళ్లో అప్పుల కారణంగా మల్లన్న ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. అయితే అతని తండ్రి రాజయ్యను చంపేసి సహజ మరణంగా చూపించగలిగితే, సర్కారు వారి నుంచి 5 లక్షలు వస్తాయని మల్లన్నతో సరోజ చెబుతుంది. దాంతో అతను ఆలోచనలో పడతాడు. అదే ఊళ్లో లచ్చవ్వ (గంగవ్వ) కొడుకు చంటి (రచ్చ రవి) జేసీబీ ఆపరేటర్ గా ఉంటాడు. అతను ఒక రోజున జేసీబీతో పనిచేస్తూ ఉండగా. పురాతన కాలం నాటి ఒక బంగారు విగ్రహం బయటపడుతుంది. చంటి మూడో కంటికి తెలియకుండా దానిని తీసుకొచ్చి పెట్టెలో భద్రపరుస్తాడు. అయితే అలాంటి వాటి వలన కలిసి రాదని నమ్మిన లచ్చవ్వ. ఆ విగ్రహాన్ని ఒక బావిలో పడేస్తుంది. ఆ బావిని పూడిక తీసినప్పుడు ఆ విగ్రహం రాజయ్యకి దొరుకుతుంది. అయితే మతిమరుపుతో బాధపడుతున్న రాజయ్య ఆ విగ్రహాన్ని ఎక్కడ దాచింది మరిచిపోతాడు. ఈ విషయం తెలియని మల్లన్న దంపతులు రాజయ్యను చంపాలని నిర్ణయించుకుంటారు. అందుకోసం వాళ్లు ఏం చేస్తారు? ఆ ప్రయత్నం ఎలాంటి పరిణామాలకు దారితీస్తుంది? ఆ బంగారు విగ్రహం ఎవరి సొంతమవుతుంది? వరలక్ష్మి వివాహం రవితో జరుగుతుందా? అనేది కథ.



# నేటి పరిస్థితులకు అద్దం పట్టే కథ

# బాపు



బ్రహ్మాజీ, ఆమని ప్రధానమైన పాత్రలను పోషించిన 'బాపు' సినిమా. ఫిబ్రవరి 21వ తేదీన థియేటర్లకు వచ్చింది. రాజు - భానుప్రసాద్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకి 'దయ' దర్శకత్వం వహించాడు. శుక్రవారం నుంచే ఈ సినిమా 'జియో హాట్ స్టార్' లో స్ట్రీమింగ్ అవుతోంది. గ్రామీణ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా కథేమిటనేది ఇప్పుడు చూద్దాం.

**కథ సాగిన విధానం:**

డబ్బుకి చాలా పవర్ ఉంది. ఎవరిని ఎలాగైనా మార్చే శక్తి దానికి ఉంది. అవసరాలు .. ఆపదలు ఎదురైనప్పుడు, తమ పరువు ప్రతిష్ఠలు పోతాయనుకున్నప్పుడు చాలామంది ఎంతకి తెగించడానికైనా సిద్ధపడుతూ ఉంటారు. ప్రేమానురాగాలను పక్కన పెట్టేసి ప్రవర్తిస్తూ ఉంటారు. అలా కన్నతండ్రిని చంపడానికి ఒక కొడుకు చేసే ప్రయత్నాల చుట్టూ, తమ అవసరాల కోసం అందుకు సహకరించే మిగతా కుటుంబ సభ్యుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. దర్శకుడు ఒక ఐదుగురు కుటుంబ సభ్యులు కలిగిన కుటుంబాన్ని ఎంచుకున్నాడు. ఒక్కో పాత్రకి ఒక్కో ట్రాక్ సెట్ చేసుకున్నాడు. ఈ ఐదు పాత్రలు ఆ గ్రామంలోని వారితో కనెక్ట్ అయ్యి ఉంటాయి. తమ అవసరాలు తీరడం కోసం ఏం చేయాలనే విషయంలో వాళ్లంతా ఒక క్లారిటీకి వచ్చే అంశాలను దర్శకుడు చెబుతూ వెళ్లిన విధానం ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తుంది. సాధారణంగా కుటుంబ సభ్యులు అందరూ కూడా కలిసి బ్రతకాలనుకుంటారు. కానీ ఆ కుటుంబం కోసం చనిపోవాల్సి వస్తే ఎవరు చనిపోవాలి? అనే ప్రశ్న వేసుకుంటే, ఎవరికి వారు కంగారు పడిపోతారు. కానీ ఆ ఇంటి పెద్దాయన వయసైపోయిన తాను చనిపోవడమే కరెక్ట్ అనుకుంటాడు. కానీ మతిమరుపు కారణంగా అతను ఆ విషయాన్ని మరిచిపోతే ఏం జరుగుతుందనేది దర్శకుడు ఆవిష్కరించిన తీరు బాగుంది.

**నటీనటుల పనితీరు:**

దర్శకుడు ఒక వైపున బంగారు విగ్రహం .. మరో వైపున పెద్దాయన ప్రాణాల చుట్టూ ఈ కథను తిప్పుతాడు. కొంత కథ నడిచిన తరువాత బంగారు విగ్రహం ట్రాక్ బలహీనపడుతుంది. పెద్దాయన ప్రాణాలకి సంబంధించిన ట్రాక్ హైలైట్ అవుతుంది. అలా కాకుండా ఈ రెండు ట్రాకులను సమాంతరంగా నడిపిస్తే బాగుండేదనిపిస్తుంది. దర్శకుడు ఈ కథను చెప్పడానికి ఎంచుకున్న విలేజ్ బాగుంది. ప్రధానమైన పాత్రలను పోషించిన బ్రహ్మాజీ .. ఆమని .. సుధాకర్ రెడ్డి .. రచ్చ రవి అందరూ కూడా తమ పాత్రలకు న్యాయం చేశారు. వాసు పెండెం ఫొటోగ్రఫీ ఆకట్టుకుంటుంది. ఆహ్లాదకరమైన పల్లె అందాలను ఆవిష్కరించిన తీరు మెప్పిస్తుంది. అనిల్ ఆలయం ఎడిటింగ్ ఓకే.

**ముగింపు:**

తమ సుఖాలకు.. సంతోషాలకు .. అవసరాలకు అడ్డురానంత వరకు మాత్రమే అవతల వారిని ప్రేమగా చూసే రోజులివి. ఒకవేళ అడ్డొస్తే .. అడ్డు తప్పించి వెళ్లిపోవడమే అనుకునే ఒక కుటుంబం కథ ఇది. మారుతున్న కాలానికీ .. డబ్బు చుట్టూ తిరిగే సమాజానికి అద్దం పడుతూ సాగే ఈ కథ, కొందరినైనా ఆలోచింపజేస్తుంది.



# మహిళలు.. మహారాణులు..!

## నేడు ప్రపంచ మహిళా దినోత్సవం

**స్త్రీ అంటే ఆదిపరాశక్తిగా భావిస్తారు.. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని చెబుతారు.. ప్రస్తుత సమాజంలో మహిళలు వివిధ రంగాల్లో పురురుషలతో సమానంగా పోటీ పడుతున్నారు. కొన్ని రంగాల్లో వారిని మించిపోతున్నారు. సమాజంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉన్నప్పటికీ కొన్ని చోట్ల పరాభవం తప్పడం లేదనే విమర్శలున్నాయి.. ప్రభుత్వాలు సైతం మహిళా అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నప్పటికీ సమాజంలో అక్కడక్కడా పాతుకుపోయిన కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు వారిని వెనక్కి నెట్టేస్తున్నాయి.. దీనికి తోడు మహిళలు, కళాశాలకు వెళ్లే అమ్మాయిలపై జరుగుతున్న దారుణాలు మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి.. దీంతో కొన్నిచోట్ల అమ్మాయిలను బయటకు పంపాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారే తప్ప వారిలో ధైర్యాన్ని నూరిపోసి ఉత్సాహాన్ని నింపే ప్రయత్నం చేయడం లేదు.. ఆడవాళ్లపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు కొత్త చట్టాలు వస్తున్నప్పటికీ అనుకున్న మేరకు ఫలితాలు ఇవ్వడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా... మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి విజయగాథలను ఓ సారి మననం చేసుకుందాం.**

**■ మహిళా దేవోభవ.. 'ఆమె'కు అండగా రేవంత్ సర్కారు ■ సర్కారు ప్రోత్సాహంతో దూసుకెళ్తున్న వనితలు**
**■ నిర్ణయాత్మక శక్తిగా మహిళామణులు ■ అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న అతివలు**
**■ 'ఆమె'కు అండగా రేవంత్ సర్కారు ■ ఆడవారి కోసం మానవీయ పథకాల అమలు**
**■ పాలనలో పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ■ జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ బిడ్డలు**
**■ నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

ఆమె.. సమాజానికి మాతృమూర్తి. పాలనలో చైతన్య దీప్తి. అన్ని రంగాల్లో నిర్ణయాత్మక శక్తి. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ ఇప్పుడు అన్నింట్లోనూ దూసుకెళున్నది. పురుషాధిపత్యాన్ని సవాల్ చేస్తూ సగౌరవంగా నిలబడుతున్నది. సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నది. రేవంత్ సర్కారు చేయూతతో అతివలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారు. స్థానిక సంస్థల పీఠాలను అధిష్టించి పాలనలో తమదైన ముద్ర వేస్తున్నారు. ఉన్నత కొలువులను సాధించి నిర్ణయాత్మక శక్తిగా నిలుస్తున్నారు. విద్య, వైద్య, వ్యాపార, క్రీడా రంగాల్లో సత్తాచాటుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పలువురు జాతీయ స్థాయిలో ఆదిలాబాద్ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఎంతో మంది మహిళలు రాజకీయాల్లో రాణిస్తున్నారు. వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచిన మహిళల ప్రస్థానంపై అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం ఎప్పటి మాదిరే ఈసారీ అంతర్జాతీయంగా మహిళా దినోత్సవ నిర్వహణ తేదీ మార్చి ఎనిమిది. నిజానికిది శ్రామిక వనితలకు సంబంధించింది. శారీరకం, మానసికం ఏదైనా శ్రమే. ఆ రీత్యా చూసినప్పుడు, దీనికి శతాధిక సంవత్సరాల ఘనచరిత ఉంది. మహిళలకైనా, పురుషులకైనా చైతన్య దృక్పథం, హక్కుల అవగాహన ప్రధానం. ఈ రెండూ ఉన్నప్పుడే ఇంటా బయటా గెలుపు సుసాధ్యమవుతుంది. తాను జాగృతమై తోటివారినీ చైతన్యపరిచినప్పుడే ముందడుగు. ఎదుటి వ్యక్తి హక్కులకు భంగం కలిగించకుండా, తన హక్కుల్ని తాను కోల్పోకుండా మెలిగినప్పుడే పురోగతి. వీటిని సమన్వయం చేసుకోవడంలోనే మహిళాశక్తి దాగుంది. రాజకీయ స్వతంత్రత, ఆర్థిక సమానత, నిస్వార్థ ప్రభుత, ద్వేషరహిత జాతీయత ఉంటేనే దేశం రాణిస్తుంది. లేకుంటే దుర్బలమై క్షీణిస్తుంది. ఇప్పటికిప్పుడు మనకు కావాల్సిందీ మనమంతా కోరుకోవాల్సిందీ ఇంకా చర్చోపచర్చల్ని కాదు, ఇంకెంతో ఆచరణని. మాటల మూటల్ని కట్టి పెట్టి, చేతలు మొదలు పెడితేనే దినోత్సవానికి సార్థకత.

**కెప్టెన్ లక్ష్మీ సెహెగల్‌తో మొదలై..**

వనితల జాగృతికి భారత్‌లో మూలకేంద్రం గుజరాత్. అక్కడే కెప్టెన్ లక్ష్మీసెహగల్, మరికొందరు నేతలుగా శ్రామిక సంఘం మొదలైంది. అటు తర్వాత పని పరిస్థితులు ఎప్పటికప్పుడు మరింతగా మెరుగవుతూ వచ్చాయి. అంతకుముందు ఎప్పుడో రష్యన్ శ్రామిక మహిళల ఆందోళన రాజ్యాధికారాన్నే ఓడించింది. తదుపరి ప్రభుత్వం ఓటుహక్కును అనుమతించింది. మహిళలు పోరు పతాక చేపట్టిన తేదీ అలనాటి గణన ప్రకారం మార్చి 8 కాబట్టే, అది అంతర్జాతీయత సంతరించుకుంది. అప్పటినుంచీ మన దేశంలోను ఉత్సవ నిర్వహణ జరుగుతున్నది. పాశ్చాత్య వైద్యంలో సుశిక్షణ అందుకున్న తొలి భారతీయ వనితారత్నం ఆనందీబాయి. అమెరికాకు మొదటగా ప్రయాణం చేసిన మహిళామణీ తానే. మొట్టమొదటి ఆటోరిక్షా సారథిగా పేరొందిన మరొక భారతీయురాలు షీలా. అంగవైకల్యం ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసంతో ప్రథ మంగా అత్యున్నత ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన పర్వతారోహకురాలు ఆరుణిమ. అంతరిక్షానికి చేరుకున్న భారతీయ సాహసి కల్పనా చావ్లా. తొలి మహిళా పోలీస్ అధికారిణిగా రికార్డు నెలకొల్పారు కిరణ్‌బేడీ. భారత వైమానిక దళానికి వన్నె తెచ్చిన పడతి అంజలి. వీరందరి స్ఫూర్తినేపథ్యం మహిళా దినోత్సవానికి శోభనిచ్చింది.

**బాధ్యత అందరిదీ...**

వనిత అనే పదం వయో విభాగానికే మితం కాదు. బాలిక, యువతి, మహిళ, వృద్ధురాలు అందరూ ఆ కోవవారే. ఇంట్లోని ఆడవారిని గమనించి, గుర్తించి, ఆదరించి, గౌరవించడం తెలిస్తే బయట కూడా అదే విధమైన ప్రవర్తన ఉంటుంది. బాధ్యతల నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, అధికార, అనధికారులు ఎవరూ తప్పించుకోలేరు. ఒక స్త్రీ మూర్తి పట్ల ఏదైనా అపచారం జరిగిందంటే, స్పందన అత్యంత తీవ్రంగా ఉండి తీరాల్సిందే. ఇలా జరుగుతుందని తెలియదు, మేం అనుకోలేదు అని కన్నవాళ్లంటే సరి పోదు. మాకు తెలిసినంతవరకు బాగానే ఉండేవాడు, ఎందుకో ఇప్పుడిలా అని నిందితుడి బంధువులు, స్నేహితులు సన్నాయి నొక్కులు నొక్కితే కుదరదు. మాకూ చాలా బాధగా ఉందని ప్రజాప్రతినిధులు సంతాప సానుభూతులు తెలిపినంత మాత్రాన ఏదీ ఒరిగి పడదు. సామాజిక బహిష్కరణ, చట్టపరమైన కఠిన శిక్షలే మహిళలను నేరగాళ్ల నుంచి పరిరక్షిస్తాయి. ప్రసార సమాచార సాధనాలూ పడికట్టు పదాలను వదులుకోవాలి. అబల, నిర్భాగ్యురాలు, పాపం ఆడపిల్ల వంటి ఊకదంపుడు ప్రయోగాలు ఎంత త్వరగా మానితే అంత మంచిది.

**స్త్రీ ఎక్కడ పూజింపబడుతుందో ..**

'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత' అని ఆర్యోక్తి. దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని. కానీ దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తిపై అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తోంది. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా విజయాలు సాధిస్తున్నారు. 'కార్యేషు దాసీ.. కరణేషు మంత్రీ.. భోజ్యేషు మాతా.. శయనేషు రంభా' అని కవి చెప్పినట్టుగా ప్రతి మగాడి విజయంలో స్త్రీ పాత్ర లేనిదే అతడికి మనుగడే లేదు. ఇక ఈ ఏడాది(2023) థీమ్ ఏంటంటే 'డిజిటల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ జెండర్ ఈక్వాలిటీ'. భారత్‌లో మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతున్నాయి. మహిళా సాధికారత, లింగ సమానత్వంలో సాధించిన విజయాల కోసం పోరాడిన నారీమణులకు నారీ శక్తి పురస్కారాలు అందజేస్తారు.

**సమానత్వం ఎక్కడుంది!**

ఆకాశంలో, అవకాశాల్లో సగం అన్నది నినాదంగా మిగలాల్సిందేనా? ఇది చెవికి ఇంపు కలిగించడమే తప్ప, నేత్రానందం ప్రసాదించే అవకాశమే లేదా? జనాభా లెక్కల ప్రకారం, పురుషులతో పోలిస్తే మహిళల సంఖ్య తక్కువన్నది ప్రపంచ స్థితి. స్త్రీలు ప్రవేశించని రంగం లేదని, నిపుణత కనబరచని పని లేదని పదే పదే చెప్పడం సరే. వారు నిలబడగలిగేలా చేస్తున్నామా, ఆత్మ విశ్వాసం కోల్పోకుండా చూస్తున్నామా? అన్నదే మన దేశంలో నాటికీ నేటికీ ప్రశ్న. స్త్రీలంటే అప్పటికీ ఇప్పటికీ చిన్నచూపే. విధి నిర్వహణ ప్రదేశాల్లో రక్షణ అంతంత మాత్రమే. శ్రమకు సరిపడా ప్రతిఫలం లభిస్తోందా అన్నది ఈనాటికీ సందేహాస్పదమే. కాకుంటే.. గతంలో కంటే వర్తమానంలో ప్రశ్నించే తత్వం పెరిగింది. సాధికారత గురించి మాట్లాడనివారు లేరు. మహిళలూ మీకు జోహార్లు అంటూ ఏటేటా కవితలల్లే వారికీ కొదవ లేదు. ఆకాశం, అవకాశం నినాదాల జోరు సరేసరి. టన్నుల కొద్దీ పదజ్ఞానం కన్నా, కొంతైనా ఆచరించి చూపడం మిన్న. అది సాకారమైనప్పుడే ఆడపిల్ల పెదవి మీద దరహాసం మెరుస్తుంది. ఇంటా బయటా మాటలు చేతలూ ఆమె కన్నీటికి కారణమైతే, జాతికి నిష్కృతి ఉండదు. ప్రాంతీయం నుంచి అంతర్జాతీయం దాకా ఇంతే.



## మార్కెట్‌లో నిలదొక్కుకోవాలంటే
# తగ్గాల్సిన అవసరం ఉంది

■ సింగరేణి సీఎండీ బలరాం కీలక వ్యాఖ్యలు ■ సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిన అవసరం ఉంది
■ ఉద్యోగులు పూర్తి పని గంటలు యంత్రాలను పూర్తిగా వినియోగించాలి
■ కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి ■ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**బెల్లంపల్లి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

పోటీ మార్కెట్‌లో నిలదొక్కుకోవాలంటే సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిన అవసరం ఉందని అలా జరిగితే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంతోపాటు మరిన్ని నూతన పథకాలను ప్రారంభించుకోవడానికి అవకాశం ఉంటుందని సింగరేణి సీఎండి ఎన్.బలరామ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌తో జరిగిన 38వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకం ధరలు కోల్ ఇండియా ధరల కన్నా, విదేశీ బొగ్గు ధరతో పోల్చితే ఎక్కువగా ఉంటున్నాయని, కనుక మన బొగ్గుకు క్రమంగా డిమాండ్ తగ్గుతోందని, ఇది చాలా ఆందోళనకరమని పేర్కొన్నారు. భూగర్భనుల్లో ఉత్పత్తి వ్యయం టన్నుకు 12 నుంచి 16 వేల రూపాయలకు చేరుకుంటుందన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. నేడు ప్రపంచం థర్మల్ విద్యుత్ నుండి సోలార్ విద్యుత్తు, ఇతర గ్రీన్ ఎనర్జీ విధానాల వైపు అడుగులు వేస్తోంది కనుక సింగరేణి సంస్థ కూడా తన మనుగడ కోసం సోలార్ విద్యుత్తు, కీలక ఖనిజాల ఉత్పత్తి వంటి వ్యాపార విస్తరణ చర్యలను చేపట్టాల్సి వస్తోందని సీఎండి బలరాం అన్నారు. కార్మిక సంఘాలు కంపెనీ ఆర్థిక స్థితిగతులు అర్థం చేసుకొని కార్మికుల్ని చైతన్య పరచాలని.. కంపెనీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు.

ఈ సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సింగరేణి అభివృద్ధిలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తుంటారని, కంపెనీ అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యతనిస్తే సింగరేణికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గతంలో సింగరేణి సంస్థను కష్టాల నుండి కాపాడడానికి కార్మికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఇప్పుడు కూడా కంపెనీని అగ్రస్థానంలో నిలపడానికి కార్మికులు తమ వంతు కృషి చేస్తారన్నారు. అయితే కేవలం కంపెనీ ఉత్పత్తిని మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా కార్మిక సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని కూనంనేని సాంబశివరావు కోరారు. కాగా, ఈ సందర్భంగా గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. సంస్థ చైర్మన్, ఎండీ బలరామ్ మాట్లాడుతూ.. గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో సింగరేణి తరఫున ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదనకు ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. అంతేకాకుండా కార్మికులకు సొంత ఇంటి పథకం సాధ్యాసాధ్యాలపై ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ(కోల్ మూమెంట్) ఎస్ డి.ఎం. సుభానీ, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, జీఎంలు పాల్గొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ శ్రీ రాజ్ కుమార్‌తో పాటు వివిధ ఏరియా నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక ఉత్పత్తి సంబంధ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు.

---

## సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం



**మందమర్రి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

మందమర్రి ఏరియాలోని శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల్లో అభివృద్ధి పనులు, సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని మందమర్రి జీఎం దేవేందర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ డీఎంఎఫ్ టీ, సీఎస్ఆర్ నిధులు ప్రభావిత గ్రామాల్లో ఖర్చు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గాలి, నీరు కలుషితం కాకుండా పర్యావరణాన్ని కాపాడుతామని వెల్లడించారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కెరమెరి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కెరమెరి ఎంపీడీఓ అంజాద్ పాషాకు గ్రామపంచాయతి కార్మికులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగాల తరహాలో ప్రతినెల గ్రీన్ ఛాలెంజ్ ద్వారా వేతనాలు ఇవ్వాలని, బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఎండ తీవ్రత దృష్ట్యా కార్మికులకు ఒకపూట పని కల్పించాలన్నారు.



---

# జిల్లాలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

2024-25 సంవత్సరమునకు సంబంధించి రబీ వరి ధాన్యం కొనుగోలునకు ఏర్పాట్లు తగు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రబీ 2024-25 కాలానికి సంబంధించి వరి ధాన్యం సేకరణ ప్రక్రియపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రానున్న రబి కాలానికి సంబంధించి పంట విస్తీర్ణం, దిగుబడి అంచనా, తదితర అంశాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. వరి కోతల ప్రక్రియ ప్రారంభం కాగానే, వెంటనే రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో వరికుప్పలు పేరుకోకుండా ఉండేందుకు వీలుగా, మిల్లింగ్ ప్రక్రియ కొరకు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఈ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సరిపడినంత మంది హమాలీలను, సరిపడినన్ని గన్ని బ్యాగులు, తూకపు యంత్రాలు, తేమయంత్రాలు, టార్పలిన్లు లారీలు, తదితర సామాగ్రిని సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చివరి క్షణంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు ఇప్పటినుంచి తగు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం పక్కదారి పట్టకుండా అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నిరంతరం పటిష్ట నిఘా ఉంచి వరి ధాన్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, పరిశ్రమల మేనేజరు నరసింహారెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, రైస్ మిల్లర్లు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

# ఎండల నుంచి రక్షణకు చర్యలు చేపట్టాలి

**ఆసిఫాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, ఆర్డీవో లోకేశ్వర్రావుతో కలిసి జిల్లా టాస్క్ ఫోర్స్ సమన్వయ కమిటీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మార్చి మొదటి వారం నుంచి ఎండ తీవ్రత పెరిగినందున ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉపాధిహామీ కూలీలు ఉదయం 6 గంటల నుంచి 11 గంటలలోపు పనులు ముగించుకోవాలని సూచించారు. పనిప్రదేశాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణికుల కోసం తాత్కాలిక బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు



ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులకు నీటితొట్టీలు ఏర్పాటు చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో డీఎంహెచ్ సీతారాం, డీపీవో భిక్షపతి, డీఆర్డీవో దత్తారావు, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, డీటీవో రాంచందర్, మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య పాల్గొన్నారు.

---

## పోగొట్టుకున్న బంగారు
# ఆభరణాలు అప్పగింత

**ఇచ్చోడ, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఎస్బీఐ సిరిచెల్మ ఎక్స్ రోడ్డు బ్రాంచిలో బంగారు ఆభరణాలు పో గొట్టుకున్న వ్యక్తికి మేనేజర్ సునీల్ మనోహర్ శుక్రవారం అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. బోథ్ మండలం సొనాల గ్రామానికి చెందిన అనిల్ మండల కేంద్రంలో ముత్తుట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టిన తులం బంగారాన్ని డబ్బులు కట్టి విడిపించుకున్నాడు. అక్కడి నుంచి మరో పనిమీద సిరిచెల్మ ఎక్స్ రోడ్డులో ఎస్బీఐ బ్రాంచికి వె ళ్లాడు. చెక్కు రాస్తుండగా కవరులో ఉన్న బంగారం నగలు కౌంటర్ వద్ద మరిచి బయటకు వెళ్లిపోయాడు. కౌంటర్ వద్ద కేశవపట్నానికి కలీం గమనించి బ్రాంచి మేనేజర్‌కు నగలు అందించాడు. తరువాత వచ్చిన బంగారు నగలు పోగొట్టుకున్న సదరు వ్యక్తి మేనేజర్‌ను సంప్రదించాడు. బంగారం నగలను అప్పగించారు.

# మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలి







- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- మహిళల ఆర్థిక తోడ్పాటుకు ప్రభుత్వం చేయూతనందిస్తోంది
- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ఫ్ ఆధ్వర్యంలో గిరిజన మిల్లెట్ బిస్కెట్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**ఇంద్రవెల్లి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అందునాయక్ తండా ఇందిరా మహిళా సమాఖ్య కార్యాలయంలో జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ సర్ఫ్ ఆధ్వర్యంలో గిరిజన మిల్లెట్ బిస్కెట్ యూనిట్ ను జిల్లా పాలనాధికారి రాజర్షి షా, సబ్ కలెక్టర్ యువ రాజ్ మర్మాట్‌లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం మహిళ సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఇందిరా మహిళ శక్తి క్యాంటిన్లు నెలకొల్పి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నామన్నారు. మహిళలకు ప్రత్యేకంగా అద్దె బస్సులు నడపడానికి ఇస్తున్నామని తెలిపారు. మహిళలు తయారు చేస్తున్న బిస్కెట్లు,వంటకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు, వ్యాపారులు మహిళ సంఘాలు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేయాలనీ అన్నారు. అనంతరం మహిళలు తయారు చేసిన బిస్కెట్లను కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పీడీ రాథోడ్ రవీందర్,రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి, ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం,ఏపీఎం రాథోడ్ రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్వయ సహాయక మహిళ సంఘాలు, విఓఏలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా అఖిల్ మహాజన్

**కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం బదిలీ - జిల్లాపై చెరగని ముద్ర - అక్రమార్కులను కట్టడి చేసిన అధికారిగా పేరు**





**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది ఐపీఎస్‌ల బదిలీల్లో గత రెండేళ్లుగా ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న గౌస్ ఆలంను కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు శుక్రవారం జరిగిన ఐపీఎస్ బదిలీలలో భాగంగా సిరిసిల్ల జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న 2017 బ్యాచ్‌కు చెందిన అఖిల్ మహాజన్ కు ఆదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా పనిచేసిన గౌస్ ఆలం జిల్లాలో తనదైన ముద్ర వేశారు. ఆదివాసీ గుడాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూనే సామాజిక కార్యక్రమాలు కూడా నిర్వహించి ఆదివాసులకు ఎంతగానో చేరువయ్యారు. అదే విధంగా జిల్లా పోలీసుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ హెల్త్ క్యాంపులు నిర్వహించి విధుల్లోని వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. జిల్లాలో అక్రమార్కులను కట్టడి చేయడంలో గౌస్ ఆలం సఫలీకృతమయ్యారు. బదిలీపై వస్తున్న నూతన ఎస్పీ శుక్రవారం లేదా శనివారం బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది.

విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా
సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు,
మండలాల వారిగా విలేకరు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# రామగుండం సీపీగా అంబర్ కిషోర్ ఝా

**సీఐడీ విభాగానికి ఎం.శ్రీనివాస్ బదిలీ**



**మంచిర్యాల,మార్చి7(ప్రభాత సమాచారం)**

రామగుండం పోలీసు కమిషనర్ (సీపీ) శ్రీనివాస్ సీఐడీ విభాగానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వరంగల్ పోలీసు కమిషనర్ 2009బ్యాచ్‌కు చెందిన అంబర్ కిషోర్ ఝా నియామకం అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్ 2024 ఫిబ్రవరి 14న రామగుండం సీపీగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేశారు. మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అంతర్రాష్ట్ర జిల్లాల పోలీసు అధికారులతో తరచూ సమావేశం అయ్యారు. మావోయిస్టుల కదలికలు కనిపెట్టేందుకు, సరిహద్దు ప్రాంతాల్లో జల్లెడ పట్టేందుకు వీలుగా డ్రోన్ కెమెరాలు అందుబాటులోకి తెచ్చారు.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏఎస్పీగా..**

రామగుండం సీపీగా నియామకం అయిన అంబర్ కిషోర్ ఝా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏఎస్పీగా పని చేశారు. ఆయనకు సౌమ్యుడి పేరుంది. ఐపీఎస్ తర్వాత మొదటి పోస్టింగ్ ఉమ్మడి జిల్లాలో ఏఎస్పీగా 2012లో కొంతకాలం పని చేశారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారిగా భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీగా పని చేశారు. 2018లో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వర్తించారు. ఉమ్మడి జిల్లాలో ఏఎస్పీగా పని చేసిన ఆయనకు మంచిర్యాల జిల్లాపై కొంత అవగాహన ఉంది.

**ఐపీఎస్ హోదాలో డీసీపీగా భాస్కర్..**

మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్కు ఐపీఎస్ హోదాలో పోస్టింగ్ ఇస్తూ ఇక్కడే నియమిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలి పారు. 2019 బ్యాచ్కు చెందిన ఆయన గ్రూప్-1 అధికారిగా పోలీస్ శాఖలో చేరారు. నాన్ క్యాడర్ డీసీపీగా 2024 జూన్20న మంచిర్యాల డీసీపీగా బాధ్యతలు స్వీకరించారు. 2024 ఆగస్టు 14న స్టేట్ సర్వీస్ పూర్తి చేసుకోగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఐపీఎస్ హోదా కల్పించింది. అనంతరం పోస్టింగ్ లేకపోవడంతో మంచిర్యాల డీసీపీగా అటాచ్డ్ చేశారు. ప్రస్తుతం ఐపీఎస్ హోదాలో డీసీపీగా బాధ్యతలు అప్పగించారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- తాగు నీటి సమస్య పరిష్కరానికి కృషి చేస్తా
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఇంద్రవెల్లి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

గ్రామాల్లో నెలకొన్న త్రాగు నీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నిటీ ఎద్దటి ఉన్న గ్రామాలను గుర్తించి బోరు బావులు వేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ముత్నూర్, ఇన్కర్ గూడా, మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ దారిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించడానికి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో నీటి ఎద్దటి ఉన్న గ్రామాలను గుర్తించి సమాచారం అందించాలని కార్యకర్తలకు సూచించారు. బోరు బావులు వేస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

**మంచిర్యాల, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా భీమిని మండలం జగ్గయ్యపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసే రమేష్‌ను శుక్రవారం సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి యాదయ్య ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 28న అదే పాఠశాల విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించడంతో విద్యార్థిని తల్లిదండ్రులు భీమి ని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన ఎస్సై విజయ్ కుమార్ ఉపాధ్యాయునిపై పోక్సో కేసు నమోదు చేశారు. జిల్లా అధికారులు సైతం సమగ్ర విచారణ జరిపి ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేశారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందజేత

**ఉట్నూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ మండలంలోని చింతగూడ గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పంద్రం గంగాధర్ ఇళ్లు అగ్నికి అహుతి అయింది. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ చింతగూడ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా బాధితుడి ఇంటిని పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనవంతుగా రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం గోండ్ గూడ గ్రామానికి చెందిన తొడసం గంగు అనారోగ్యం కారణంగా మృతిచెందగా అంత్యక్రియలకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

